క్లుప్తంగా

'ఒంటిపూట బడులు నిర్వహించాలి'

కడెం: అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నం దున పాఠశాలల్లో విద్యార్థులకు ఉదయం అల్పాహారం, ఈనెల 10 నుంచి ఒంటిపూట బడులు నిర్వహించాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యా య సంఘం జిల్లా అధ్యక్షుడు భుక్యా రాజేశ్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో మాట్లాడా రు. ఏప్రిల్ 15 నుంచి వేసవి సెలవులు ప్రకటి ంచాలని కోరారు. విద్యాసంవత్సరం చి వరి రోజే యూనిఫాం, టై, బెల్టులు బ్యాగులు, నోట్‌బుక్‌లు అందించాలని పేర్కొన్నారు.

వెండి త్రిశూలం బహూకరణ



ఆలయానికి త్రిశూలం అందిస్తున్న దాతలు

ఖానాపూర్: పట్టణంలోని ముత్యాల పోచమ్మ ఆలయానికి సోమవారం సీజీఆర్ ఫౌండేషన్ చైర్మన్ చింతపండు రవి–సంధ్య దంపతులు, ఖానాపూర్‌కే చెందిన కడార్ల వెంకటేశ్–సంధ్య దంపతులు రూ.90వేల విలువైన కిలో వెండి త్రిశూలాన్ని బహూకరించారు. అర్చకులు ని మ్మగడ్డ శరత్‌చంద్ర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి త్రిశూలాన్ని ఆలయంలో ఏర్పాటు చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వారిని శాలువాతో సన్మానించా రు. కొండాడి నాగేందర్‌రావు, అంకం రాజేం దర్, రాజన్న, శ్రీనివాస్, మురళి, రంజిత్, శం కర్, రవి, రమేశ్ తదితరులు ఉన్నారు.

'లంబాడాలకు మంత్రి పదవి ఇవ్వాలి'

ఖానాపూర్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏ ర్పాటులో లంబాడాలు కీలకపాత్ర పోషించా రని.. ఆ సామాజికవర్గానికి చెందిన వారిలో ఒకరికి మంత్రి పదవి ఇవ్వాలని ఆ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు బానావత్ గోవింద్ కోరారు. సోమ వారం పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో 40 లక్షలకుపైగా ఉ న్న లంబాడాలకు 40 అసెంబ్లీ స్థానాల్లో గణ నీయమైన ఓట్లు ఉన్నాయన్నారు. కాంగ్రెస్ గెలుపునకు లంబాడా హక్కుల పోరాట స మి తి పూర్తిగా పని చేసిందని పేర్కొన్నారు.

'ఎఫ్‌ఏపై చర్యలు తీసుకోండి'

కడెం: మండలంలోని పెద్దబెల్లాల్ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ తుప్ప రాజలింగంపై చర్యలు తీసు కోవాలని బెల్లాల్ ఉమ్మడి గ్రామపంచాయ తీకి చెందిన పలువురు కూలీలు సోమవారం నిర్మల్‌లో గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశా రు. రాజలింగంకు బదులు అతని కొడుకు ప్ర శాంత్ ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తు న్నాడని పేర్కొన్నారు. రూ.500 ఇస్తేనే కూలీ లకు పని కల్పిస్తున్నాడని.. మస్టర్లపై తండ్రికి బదులు కొడుకు ప్రశాంత్ సంతకాలు చేస్తూ అవకతవకలకు పాల్పడుతున్నాడని ఆరోపిం చారు. ఈ విషయమై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

కిరాణం ఏర్పాటుకు చేయూత



సామగ్రి వద్ద సంస్థ సభ్యులు, మమత

లక్ష్మణచాంద: మండలంలోని మునిపెల్లి గ్రా మంలో పేద కుటుంబానికి చెందిన మమత కిరాణ దుకాణం ఏర్పాటు చేసేందుకు వరల్డ్ విజన్ అనే స్వచ్ఛంద సంస్థ చేయూతనిచ్చిం ది. మమత ఉపాధి పొందేందుకు సోమవా రం గ్రామంలో కిరాణం ఏర్పాటుకు రూ. 20వేల విలువైన సరుకులు, స్టేషనరీ వస్తువు లను సంస్థ ప్రతినిధులు అందజేశారు. సంస్థ ప్రోగ్రాం కోఆర్డినేటర్ హనుమన్న, శేఖర్‌రెడ్డి, రమేశ్, గ్రామ సమన్వయ కమిటీ అధ్యక్షుడు అశోక్, వరల్డ్ విజన్ సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలకు నీరు అందించాలి



నర్సరీ పరిశీలిస్తున్న ఎంపీడీవో రమేశ్

దస్తురాబాద్: వేసవి నేపథ్యంలో నర్సరీల్లో మొక్కలు ఎండిపోకుడా ఎప్పటికప్పుడు నీటి ని అందించాలని ఎంపీడీవో కె.రమేశ్ సూచిం చారు. సోమవారం మండలంలోని పెర్కపల్లె లో ఉన్న నర్సరీని పరిశీలించారు. అనంతరం ఉపాధి కూలీలు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యదర్శి సత్యనారాయణ ఉన్నారు.

ఆలయ నిర్మాణానికి పూజ

కుభీర్: మండల కేంద్రంలోని బజార్‌గల్లిలో పోచమ్మ ఆలయ నిర్మాణానికి సోమవారం భూమిపూజ చేశారు. కాలనీవాసులు చందా వేసుకొని నిర్మించే ఈ ఆలయ పనులకు యా దవ సంఘం అధ్యక్షుడు ఉప్పు దత్తాత్రి భూ మిపూజ చేశారు. గ్రామపెద్ద వైద్యనాథ్‌సేట్, వ్యాపారులు బాలాజీ , చందు, నిఖిల్, నా రాయణ్, అనిల్, రమేశ్, భోజన్న ఉన్నారు.

సిబ్బంది లేక సతమతం

- అంగన్‌వాడీ కేంద్రాల్లో లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో అందని సేవలు
- కొత్త ప్రభుత్వంపైనే ఆశలు

జిల్లా వివరాలు

అంగన్‌వాడీ కేంద్రాలు	926
టీచర్ల ఖాళీలు	58
ఆయాల ఖాళీలు	263
లబ్ధిదారుల సంఖ్య	
గర్భిణులు	5,436
బాలింతలు	5,847
చిన్నారులు	60,341



నర్సాపూర్(జి) అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులతో టీచర్(ఫైల్)

నర్సాపూర్(జి): ఐదేళ్లలోపు చిన్నారులు, బాలింత లు, గర్భిణులకు పోషకాహారం అందించేందుకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్తిస్థాయి సిబ్బంది కరువ య్యారు. దీంతో తమకు పూర్తి సేవలు అందడం లే దని లబ్ధిదారులు వాపోతున్నారు. మరోవైపు ప్రభు త్వం ఇటీవల జిల్లాలోని 110 మినీ అంగన్‌వాడీ కేం ద్రాలను ప్రధాన కేంద్రాలుగా ఉన్నతీకరించింది. దీంతో ఈ కేంద్రాల్లో ఆయాలను నియమించాల్సి ఉంటుంది. వీటితో పాటు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధమవుతుందని.. అనుమతులు రాగానే కలెక్టర్ ఆధ్వర్యంలో ఉద్యోగ ప్రకటన జారీ చేయనున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.

ఖాళీగా పోస్టులు..

జిల్లాలో మొత్తం 926 అంగన్‌వాడీ కేంద్రాలుండగా 58 అంగన్వాడీ టీచర్లు, 263 హెల్పర్లు(ఆయాలు) ఖాళీలుగా ఉన్నాయి. ఇటీవల ఉన్నతీకరించిన మినీ అంగన్‌వాడీ కేంద్రాల్లో విధులు నిర్వర్తించే టీచర్లను ప్రధాన అంగన్‌వాడీ టీచర్లుగా పదోన్నతి కల్పిం చారు. ఈ కేంద్రాల్లోని టీచర్లు గతంలో అన్ని విధు లు నిర్వర్తించారు. ప్రస్తుతం స్థాయి పెరగడంతో ఆయాలను సైతం నియమించాల్సి ఉంది. దీంతో అన్ని కేంద్రాల్లో ఒక టీచర్, ఒక హెల్పర్(ఆయా)ను నియమించాల్సి ఉంది.

మండలంలో ఖాళీల వివరాలు..

నర్సాపూర్(జి)మండలంలో మొత్తం 31 అంగన్ వాడీ కేంద్రాలు ఉన్నాయి. బామిని(బి)–1,గొల్ల మాడ–1 బూరుగుపల్లి(జి)–2, సూర్యం తండా –1ల్లో ఐదు అంగన్‌వాడీ టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రాంపూర్–1, గొల్లమాడ–2, నర్సాపూర్ (జి)–1 చొప్పున 4 హెల్పర్(ఆయా) పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

ఇంటర్ తప్పనిసరి...

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ టీచర్లకు నెలకు రూ.13,650, హెల్పర్లకు రూ.7,800 వేతనం ఇస్తున్నారు. గతంలో అంగన్‌వాడీ టీచర్లకు విద్యా ర్హత పదో తరగతి ఉండగా ప్రభుత్వం ఈ నిబంధన లను సడలించింది. టీచర్లతో పాటు ఆ యాలు సైతం కనీసం ఇంటర్ పాసై ఉండాలి. వ యో పరిమితి 18 నుంచి 65 ఏళ్ల లోపున్నవారు అ ర్హులు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న టీచర్లలో పలువురికి ప్రమో షన్ లభించే అవకాశం ఉంది. కొంతమంది టీచ ర్లకూ సూపర్‌వైజర్లుగా పదోన్నతి కల్పించనున్నా రు. ఇటీవల ఉన్నతీకరించిన కేంద్రాల్లో పలు వు రు టీచర్లతో ప్రధాన కేంద్రాల్లోని ఆయాలకు కనీస వి ద్యార్హత లేకపోవడంతో పదోన్నతులపై ప్రభుత్వ నిర్ణయం కోసం అధికారులు ఎదురుచూస్తున్నారు.

వివరాలు పంపిస్తున్నాం



జిల్లాలోని అంగన్‌వాడీ కేం ద్రాల్లో టీచర్, ఆయాల పో స్టుల ఖాళీల వివరాలను ఎ ప్పటికప్పుడు ప్రభుత్వాని కి పంపిస్తున్నాం. పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వం నుంచి అ నుమతి వస్తే కలెక్టర్ ఆదేశాలతో నోటిఫికేషన్ జారీ చేయవచ్చు. ఖాళీలు ఏర్పడిన చోట ఇన్ చార్జులతో కేంద్రాలను నిర్వహిస్తున్నాం.

– నాగమణి, ఇన్‌ఛార్జి పీడీ, ఐసీడీఎస్

తాగునీటి సమస్య రానీయొద్దు

- మున్సిపల్ చైర్మన్ సత్యం



మరమ్మతులు చేయిస్తున్న చైర్మన్ సత్యం

ఖానాపూర్: వేసవి నేపథ్యంలో పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా అధికారులు, సిబ్బంది చర్యలు చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం అన్నారు. సోమవారం పట్టణంలోని మూడో వార్డు పరిధిలో ఉన్న అంబేద్కర్‌నగర్ కాలనీలో మి షన్ భగీరథ పైపులైన్‌కు లీకేజీలు ఏర్పడగా సిబ్బం ది చేత దగ్గరుండి మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు చైర్మన్, కమిషనర్ మ నోహర్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ప్రభు త్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలపై సలహా లు, సూచనలు చేయడంతో పాటు సమస్యలపై దర ఖాస్తులు స్వీకరించేందుకు ప్రజాపాలన సేవా కేం ద్రాన్ని చైర్మన్ ప్రారంభించారు. ఆయా కార్యక్రమా ల్లో కావలి సంతోశ్, తొంటి శ్రీనివాస్, జన్నారపు శంకర్, పరిమి సురేశ్, అమానుల్లాఖాన్, షబ్బీర్‌పా షా, ప్రవీణ్, దేవేందర్, గంగాధర్, ముత్తవ్వ, శంక రమ్మ తదితరులు ఉన్నారు.

గ్రామసభలు

నిర్మల్: ధరణి పోర్టల్‌లో నెలకొన్న భూసమ స్యల పరిష్కారానికి సోమవారం తహసీల్దార్ శ్రీదేవి ఆధ్వర్యంలో మండలంలోని బీరవెల్లి, ప్యారమూర్, బోరిగాం, గొడిసెర గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈసందర్భంగా గతంలో తమ సమస్యల పరిష్కారం కోసం రైతులు చేసుకున్న దరఖాస్తులను వారి సమక్షం లోనే విచారణ చేపట్టారు. అనంతరం భూసమ స్యలపై గ్రామస్తుల ఆధ్వర్యంలో చర్చించారు. తక్షణం కొన్ని సమస్యలను స్థానికంగా పరిష్క రిస్తామని.. పరిష్కారం కాని సమస్యలను ఉన్న తాధికారులకు నివేదించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తహసీల్దార్ తెలిపారు. డీటీ రవీం దర్, ఎంఆర్ఐ ముంతాజ్ తదితరులు ఉన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం

కుంటాల: మండలంలోని పాతవెంకూర్ గ్రామంలో ఉపాధి నిధులు రూ.3.50 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణానికి జెడ్పీ మాజీ చైర్మన్ జుట్టు అశోక్ భూమిపూజ చేశారు. తహ సీల్దార్ ఎజాజ్ అహ్మద్‌ఖాన్, కార్యదర్శి అరుణ, మగ్గిడి దిగంబర్, జలన్న, దత్తురాం పటేల్, బాజీరావు పటేల్, అశోక్, సుధాకర్, గగన్, భోజారాం పటేల్ తదితరులు పాల్గొన్నారు.

ముధోల్: మండలంలోని తరోడా గ్రామంలో ఉపాధి నిధులు రూ.14లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు పనులకు సోమవారం కాంగ్రెస్ నాయకు లు భూమి పూజ చేశారు. ఎంపీటీసీ గంగాధర్, హరిపాద్దీన్, రవికిరణ్‌గౌడ్, గంగారెడ్డి తదితరు లు పాల్గొన్నారు.

ప్రధాని సభకు తరలిన నేతలు



కుభీర్ నుంచి వెళ్తున్న నాయకులు

కుంటాల: ఆదిలాబాద్‌లో సోమవారం ప్రధాని నరేంద్రమోదీ పాల్గొన్న సభకు కుంటాల మండలం నుంచి బీజేపీ శ్రేణులు ప్రత్యేక వాహనాల్లో తరలివె ళ్లారు. ఎంపీపీ అప్క గజ్జారాం యాదవ్, బీజేపీ మండల కన్వీనర్ గుద్దేటి నర్సయ్య, వైస్‌ఎంపీపీ మౌనిక నవీన్, జీవీ రమణారావు పిప్పెర వెంగళ రావు, గజేందర్, లక్ష్మణ్‌పటేల్, కోఆప్షన్ సభ్యులు గౌస్, ఎంపీటీసీలు కట్ట రవి, సుధాకర్, మోహన్ తరలివెళ్లిన వారిలో ఉన్నారు.

కుభీర్: ఆదిలాబాద్‌లో మోదీ పాల్గొన్న సభకు మం డలంలోని వివిధ గ్రామాల బీజేపీ నాయకులు కు భీర్ నుంచి ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. మం డలం నుంచి 60 వాహనాల్లో వెళ్లారు. కొందరు మహారాష్ట్ర మీదుగా వెళ్లగా.. మరికొందరు భైంసా –నిర్మల్ నుంచి ఆదిలాబాద్ వెళ్లారు. నాయకులు పి.లింగం, శేఖర్, రాజు, గణపతి, శేషు ఉన్నారు.

ప్రజాపాలన సేవా కేంద్రాలు ప్రారంభం



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్



సోన్‌లో దరఖాస్తు స్వీకరిస్తున్న సిబ్బంది

నిర్మల్‌టౌన్: ప్రభుత్వ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. గృహజ్యోతి, గృహ లక్ష్మీ పథకాలకు దరఖాస్తు చేసుకొనివారు.. అనర్హత పొందిన వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు.

సోన్: మండల పరిషత్ కార్యాలయంలో సోమ వారం ప్రజాపాలన సేవా కేంద్రం ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే గ్యారంటీలకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాల్లో తప్పులుంటే సరిచేసుకోవాలని కార్యాలయ సిబ్బంది సూచిం చారు. పలువురి నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

కుంటాల: ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన సేవా కేంద్రా న్ని అధికారులు ఏర్పాటు చేశారు. గృహజ్యోతి, మహాలక్ష్మి దరఖాస్తుల్లో వివరాలు తప్పుగా ఉంటే సరిచేస్తామని.. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసు కోవాలని ఎంపీడీవో అబ్దుల్ రహీం పేర్కొన్నారు.

సంక్షిప్త వార్తలు

8వ తేదీలోగా సంప్రదించాలి

కుంటాల: ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజనలో భాగంగా ప్రతి ఇంటికి సోలార్ ప్యానల్ ద్వారా కేంద్ర ప్రభుత్వం 300 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించనున్నట్లు కుంటాల ఎస్పీఎం మధుకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 8వ తేదీలోపు తపాలా కార్యాలయంలో వివరాలు నమోదు చేయించుకోవాలని పేర్కొన్నారు. విద్యుత్ బిల్లు, మొబైల్ నెంబర్, ఇంటి పైకప్పు ఫొటోలతో సంప్రదించాలని సూచించారు.

మరమ్మతులకు సాయం

కుంటాల: మండల కేంద్రంలో ప్రజల కోసం స్వర్గ లోక రథాన్ని జుట్టు కళావతి–శ్రీరాములు స్మార కార్థం వారి కుమారులు జుట్టు లక్ష్మణ్, అశోక్, పం డరి, ప్రకాశ్ అందించిన విషయం తెలిసిందే. ఇటీ వల రథం బోల్తా పడింది. దీంతో గ్రామానికి చెం దిన షికారి భోజన్న(జేసీబీ) మరమ్మతుల కోసం తన వంతుగా రూ.10వేలు అందించారు.

ఆటోడ్రైవర్ల నిరసన

తానూరు: మండల కేంద్రంలో సోమవారం పలువురు ఆటోడ్రైవర్లు రోడ్డుపై ఆటోలు నిలిపి నిర సన తెలిపారు. భైంసా–బెల్‌తరోడా వైపు వెళ్లే ఆటో లు భైంసా రోడ్డుపై నిలిపి ఉంచేవారు. ప్రస్తుతం అక్కడ దుకాణాలు ఏర్పాటు కా వడంతో యజమా నులు ఆటోలను నిలుపనీయడం లేదు. దీంతో ఆటోల యజమానులు భైంసా–తానూరు రోడ్డుపై ఆటోలు ఉంచి నిరసన తెలి పారు.

ఆలయ వార్షికోత్సవం

కుంటాల: మండలంలోని ఓలా శ్రీ విఠలేశ్వర స్వామి రుక్మాబాయి ఆలయ ప్రథమ వార్షికోత్సవం ఘనంగా ప్రారంభించారు. వేదపండితుడు శ్రీ భగ వాన్‌జోషి ఆధ్వర్యంలో సోమవారం వేదపఠనం, పుణ్యాహవచనం, రక్షాబంధనం, రిత్విక్ హరణం, శాంతిపాటం, మాతృకా, నవగ్రహ, వాస్తు, యో గి ని, భద్రమండల, క్షేత్రపాల మండపారాధన, అగ్ని ప్రతిష్ఠ మండపదేవతామంత్రోక్త హోమం, పవమా న సూక్త హవనం, హారతి, మంత్రపుష్పం పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.

జీరో బిల్లులు అందజేత

కుంటాల: గృహజ్యోతి పథకంలో భాగంగా మండ లంలోని అందాకూర్‌లో సోమవారం లబ్ధిదారులకు జీరో కరెంట్ బిల్లులను అందజేశారు. ఎంపీటీసీ మధుకర్, ముద్దం నవీన్, ఎస్.కె ఫారుక్, ప్రశాంత్ సుధాకర్, దిగంబర్ తదితరులు పాల్గొన్నారు.

పరిశీలన

నర్సాపూర్(జి): మండలంలోని రాంపూర్ పం చాయతీలోని దర్యాపూర్ గ్రామ శివారులో ధరణి పెండింగ్ దరఖాస్తుకు సంబంధించిన సర్వేనంబర్ (44,45,47) భూమిని సోమవారం తహసీల్దార్ శ్రీనివాస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయన వెం ట ఆర్ఐ వేణుగోపాల్, రైతులు ఉన్నారు.

'కార్మిక, రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రం'

ఖానాపూర్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్లకు పెద్దపీట వేస్తూ రైతు, కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని సీపీఐఎంఎల్ న్యూడెమె క్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పి.శ్రీనివాస్ అన్నా రు. సోమవారం పట్టణంలోని పీఆర్టీయూ భవన్‌లో ఆ పార్టీ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేశ్ అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రైతులు, కార్మికులను నష్టపరిచేలా రైతు చట్టాలు, లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు పట్టించు కోవడం లేదని వాపోయారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి జె.రాజు, మంచికంటి లక్ష్మణ్, వెంకటేశ్, రాజేశ్, స్వామి, ప్రసాద్, శేఖర్, శ్రీనివాస్, లిం గన్న తదితరులు ఉన్నారు.

ఘనంగా శివపార్వతుల కల్యాణం



కల్యాణం జరిపిస్తున్న అర్చకులు, వీక్షిస్తున్న భక్తులు

లక్ష్మణచాంద: మండలంలోని బాబాపూర్ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో సోమవారం శివ పార్వతుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు స్వామివారికి పట్టువస్త్రా లు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఉత్సవ మూర్తులను భాజాభజంత్రీల నడుమ గ్రామం నుం చి ఆలయానికి తీసుకెళ్లారు. అనంతరం వేదపండి తుల మంత్రోచ్ఛరణల నడుమ శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. భక్తులు కల్యాణం వీక్షించే లా ఎల్‌ఈడీ తెర ఏర్పాటు చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కల్పనారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ సురేశ్ రెడ్డి, గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పోలియో చుక్కలు వేయించాలి



చుక్కలమందు వేస్తున్న వైద్యురాలు శృతి

భైంసారూరల్: మండలంలోని ఆయా గ్రామాల్లో ఐదేళ్లలోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలని ఇన్‌చార్జి మెడికల్ ఆఫీసర్ శృతి తెలిపారు. సోమవారం వానల్‌పాడ్, మాటేగాం, తిమ్మాపూర్, మహాగాం, దేగాం, ఇలేగాం, కామోల్ తోపాటు ఆయా గ్రామాల్లో ఏఎన్‌ఎంలు, ఆశావ ర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు ఇంటింటా తిరుగుతూ చిన్నారులకు చుక్కలమందు వేశారు. కార్యక్రమం లో పల్స్‌పోలియో స్టేట్ అబ్జర్వర్ డా.నైనారెడ్డి, సిబ్బంది గిరిబాబు, సలీం, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

దిలావర్‌పూర్: మండలవ్యాప్తంగా అన్ని కేంద్రాల్లో ఆదివారం 97 శాతం మేర చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు వైద్యసిబ్బంది పేర్కొన్నారు. సోమవారం ప్రతీ గ్రామంలోని ప్రధాన కూడళి వద్ద, ఇంటింటా తిరుగుతూ ఆశవర్కర్లు మిగిలిన చిన్నారులకు చుక్కల మందు తాగించారు. దీంతో మండలంలో 99 శాతం కార్యక్రమం పూర్తయిందని వైద్యాధికారి శ్యాంకుమార్ వెల్లడించారు.

వేతనాల కోసం కార్మికుల ధర్నా



ధర్నా చేస్తున్న పారిశుధ్య కార్మికులు

కుభీర్: మూడు నెలల నుంచి వేతనాలు రాక కుటుంబపోషణకు ఇబ్బంది పడుతున్నామని.. అధికారులు స్పందించి వెంటనే వేతనాలు మంజూ రు చేయాలని పారిశుధ్య కార్మికులు విధులు బహి ష్కరించారు. సోమవారం మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం ఎదుట కార్మికులు ధ ర్నాకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ మేజర్ గ్రామపంచాయతీలో పని చేసే 12 మం ది పారిశుధ్య కార్మికులకు డిసెంబర్ నుంచి వేత నాలు రాలేదని వాపోయారు. ఈ విషయమై ఈవో విజయ్‌ను ప్రశ్నించగా ట్రెజరీలో బిల్లు ఉందని పాస్ కాగానే జీతాలు చెల్లిస్తామని పేర్కొన్నారు.

టీయూటీఎఫ్ మండల కార్యవర్గం ఎన్నిక

నిర్మల్: తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్ సారంగపూర్ మండల కార్యవర్గాన్ని సోమవారం మండల కేం ద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల సం ఘం గౌరవ అధ్యక్షుడిగా కరిపె శివప్రసాద్, అధ్యక్షు డిగా ఎండీ మోయిజుద్దీన్, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మారెడ్డి, సహాధ్యక్షులుగా రఘునాథ్, రాజగంగ, సంయుక్త కార్యదర్శులుగా నర్సారెడ్డి, అరుణ రాణి, ఆర్థిక కార్యదర్శిగా తాళ్ల చిన్నయ్య, కార్యదర్శులుగా శ్రీనివాస్, ధర్మరాజ్, శరత్ చంద్రారెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, సుబ్రహ్మణ్యంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో రాష్ట్ర కార్యనిర్వాహణ అధ్యక్షుడు మురళి మనోహర్‌రెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, రవికాంత్, కోశాధికారి ధర్మరాజ్ తదితరులు పాల్గొన్నారు.

అలేఖ్య కుటుంబానికి పరామర్శ



నివాళులర్పిస్తున్న జాన్సన్‌నాయక్, నాయకులు

ఖానాపూర్: ప్రేమోన్మాది చేతిలో హత్యకు గురైన అ లేఖ్య కుటుంబానికి న్యాయం చేయాలని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి భుక్యా జాన్సన్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పట్ట ణంలోని అంబేద్కర్‌నగర్ కాలనీలో అలేఖ్య కుటుం బసభ్యులను పరామర్శించి మాట్లాడారు. బీఆర్ ఎస్ ప్రభుత్వంలో దిశ, సమత హత్య కేసుల్లో నిం దితులకు వెంటనే శిక్ష పడేలా కఠిన చర్యలు తీసుకు న్నామని పేర్కొన్నారు. అలేఖ్య హత్య జరిగి నెల రోజులు కావొస్తున్నా ఫాస్ట్‌ట్రా క్ కోర్టు ఏర్పాటుపై ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయకపోవడం శోచ నీయమన్నారు. అలేఖ్య కుటుంబానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని అన్నారు. అంతకుముందు అలేఖ్య చిత్రపటానికి నివాళులర్పించారు. వారి వెం ట గంగాధర్, మహేందర్, శ్రావణ్, ప్రదీప్, భూమన్న, రాజన్న, ప్రణీత్, గంగేశ్వర్, సరోజ, సం తోశ్, నరేందర్, రాజు, శ్రీహరి, రమేశ్, అజయ్ తదితరులు ఉన్నారు.

మస్కాపూర్‌లో..

ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్‌కు చెందిన దొనికెని పెద్ద వెంకటనర్సయ్య ఇటీవల మృతి చెం దగా బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాన్సన్‌నాయక్ పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ దాసరి మనోహర్‌ను పరా మర్శించారు. అంతకుముందు మస్కాపూర్ రాజ రాజేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేశారు. అనంతరం చందునాయక్ తండాలో గుగ్లావత్ సీతారాం నాయక్ తేర్వి కార్యక్రమంలో పాల్గొన్నా రు. సంతోష్, నరేందర్, ప్రదీప్, నిమ్యానాయక్, బీకేసింగ్, రమేశ్, అజయ్, సాబీర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి ఆక్రమిస్తే కఠిన చర్యలు

- ఆర్డీవో కోమల్‌రెడ్డి
- పిప్రిలో వివాదాస్పద స్థలం పరిశీలన



ప్రభుత్వ భూమి పరిశీలిస్తున్న ఆర్డీవో కోమల్‌రెడ్డి, సీఐ మల్లేశ్ తదితరులు

లోకేశ్వరం: ప్రభుత్వ భూమిని ఎవరైనా ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని భైంసా ఆర్డీవో కోమల్‌రెడ్డి హెచ్చరించారు. మండలంలోని పిప్రి గ్రామంలోని 377 సర్వేనంబర్‌లో ఉన్న ప్రభుత్వ స్థలం విషయం లో వీడీసీ, ముస్లిం కమిటీల మధ్య వివాదం నెలకొంది. ఇరువర్గాలు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశా యి. కలెక్టర్ ఆదేశాలనుసారం సోమవారం ఆర్డీవో వివాదాస్పద స్థలాన్ని పరిశీలించారు. ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పనులకు గ్రామాల్లో ప్రభుత్వ భూ మిని కేటాయిస్తామని తెలిపారు. కుల మతాలకు అతీతంగా ప్రభుత్వ స్థలాన్ని కాపాడుకోవాలని సూచించారు. అనంతరం వివాదాస్పద స్థలంలోకి అనుమతి లేకుండా వెళ్లొద్దని బోర్డు ఏర్పాటు చేయించారు. ఆర్డీవో వెంట లోకేశ్వరం తహసీల్దార్ మోతీరాం, ముథోల్ సీఐ మల్లేశ్, ఏఎస్సై దిగంబర్, ఆర్ఐ బాలకిషన్ తదితరులు ఉన్నారు.

తూము మరమ్మతులు చేపట్టాలి

కుంటాల: మండలకేంద్రం శివారులో బూరుగుకుం ట చెరువు తూము గేటుకు మరమ్మతులు చేప ట్టాలని ఆయకట్టు రైతులు సోమవారం తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్‌ఖాన్‌కు వినతిపత్రం అందజేశారు. తూము గేటు దెబ్బతినడంతో చెరువులోని నీరంతా వృథాగా బయటకు పోతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో అయిటి నందు, సబ్బిడి రాకేశ్, రమేశ్ తదితరులు ఉన్నారు.